
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 07-11-2025 పేజీలు : 12



**పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిగ్రామాల అభివృద్ధికి పాటుపడాలి**

4 లో..

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం



రామడుగు,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):

మండలానికి వెలుపల నుంచే కనిపించే రద్దీ పల్లెల్లో అడుగుపెట్టగానే మొదలయ్యే ప్రచార ఘోష... ప్రతి ఇంటి ముందు గుమ్మిగుడి గుసగుసలాడే మహిళలు.. చెరువు బండమీద రాజకీయ చర్చలు... ఇదే ఇప్పుడు గ్రామాలకు మరోసారి మొదలైన పంచాయతీ ఎన్నికల. సాధారణంగా నిశ్శబ్దంగా ఉండే ఈ పల్లెలు, ఎన్నికల సీజన్ లో మాత్రం పండగ వాతావరణంలోకి జారిపోతున్నాయి. పగలు పోస్టర్లతో అలంకరించిన వీధులు, రాత్రి వరకు డప్పుల మూతలతో ప్రచార బృందాలు. పల్లెల్లో ఉదయం ప్రచారంతో బిజీబిజీగా ఉన్న యువత రాత్రి అయితే సిట్టింగ్లతో మందు,విందు, చిందులేస్తున్నారు. - వార్డుల వద్ద ప్రచార జోరుఃఉదయం నుంచి వార్డు సభ్యులకు ఇప్పుడు పెద్ద పెద్ద సభలుగా మారాయి. అమ్మ ఈసారి మా రోడ్డు పక్కన లైట్లు వేయిస్తా, నేటి సమస్య తీరుస్తానంటూ వార్డు సభ్యులు ఓటర్లకు గాలం వేస్తున్నారు.

మిగతా 2లో...

- వార్డుల వద్ద ప్రచార జోరు - ఈసారి పెద్ద ఎత్తున నామినేషన్లు వేసిన యువత
- సీనియర్లకు సైతం ముచ్చెమటలు పట్టిస్తున్న యువత పాత్ర - డిమాండ్స్ చెప్పండి అంటున్న సర్పంచ్ అభ్యర్థులు

## రోళ్ళవాగు ప్రాజెక్టు అనుమ్మతులు వేగవంతం చేయండి

**నగర్ వన్ యోజన నిధులు విడుదల చేయండి**

**కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ను కోరిన ఎంపీ అర్వింద్**



బీర్ పూర్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని రోళ్ళవాగు ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ని కోరారు.ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసిన ఎంపీ అర్వింద్, ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రాజెక్ట్ అనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ను కోరారు. ఈ నేపథ్యంలోనే ఎంపీ కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.

మిగతా 9లో...

## ఘనంగా 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం




4

# అంబేద్కర్ ఆశయాల సాధనకు నేటి యువతి, యువకులు కృషి చేయాలి

**చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాబాసాహెబ్ ఆశయాలను, రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకు ఈ తరం యువతి, యువకులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్,మండల అధ్యక్షులు కడారి గంగరాజు,మండల ప్రధాన కార్యదర్శి, కళ్లేపెల్లి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి చింటూ, మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు కడారి శంకర్,మాచర్ల దినకర్, రిటైడ్ ఉద్యోగులు గొలిపెల్లి మోహన్, కడారి రాజలింగం, ఎనగంధుల రాజయ్య, భీమ్ రాజ్,కళ్యాణ్, శ్రీనివాస్,చంద్రయ్య,రాజేందర్, ప్రభాకర్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# సాయి ఈశ్వర్ చారికి బీసీ జేపీసీ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు

**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావేమో అని మనోవేదనకు గురై ఆత్మహుతి చేసుకొని అమరుడైన సాయి ఈశ్వర చారికి ఈరోజు కరీంనగర్ లోని అమరవీరుల స్తూపం వద్ద బీసీ జేపీసీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ ఇది ముమ్మాటికి ప్రభుత్వం హత్యే అని ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, అలాగే సాయి ఈశ్వర్ చారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి బీసీలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం పట్ల బీసీ సంఘాలు,కుల సంఘాలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నాయి.ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు పోతామని దేశంలో తెలంగాణ రోల్ మాడల్ అని వారు ఇచ్చిన మాట కట్టుబడకుండానే ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం అన్నారు. తక్షణమే ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకొని 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోజు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం వల్ల బిసి సమాజం మొత్తం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బీసీలకి 42శాతం రిజర్వేషన్లు అమలయ్యే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచే విధంగా బీసీ



బిల్లును పార్లమెంట్లో ప్రస్తావన చేసి రాజ్యాంగ సవరణ ద్వారా 9 షెడ్యూల్లో చేర్చి బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని తమ పార్టీ విశ్వసనీయతను,చిత్తశుద్ధిని చాటుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో బీసీ సంఘాలు,కుల సంఘాలు ముక్తకంఠంతో రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి అయినా సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేపీసీ నాయకులు న ర్సింగోజు శ్రీనివాసుచారి, బొల్లం లింగమూర్తి, కేసిపెద్ది శ్రీధర్ రాజు, ఆది మల్లేశం ,నాగుల కనకయ్య గౌడ్, ,నారోజు రాకేష్ చారి, దొగ్గలి శ్రీధర్,నల్లగొని శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్,ఉమామహేశ్వర్,దేవరకొండ సంతోషిని,బిసి సంఘాలు,కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో నూతన అదనపు కోర్టు ప్రారంభం

**సుల్తానాబాద్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** కక్షిదారుల సౌలభ్యం కోసమే నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తద్వారా సత్వర న్యాయం అందుతుందని హైకోర్టు న్యాయమూర్తి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మీనారాయణ అలిశెట్టి అన్నారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను బుధవారం హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మీనారాయణ అలిశెట్టి, పుల్ల కార్తీక్, జే. శ్రీనివాస రావు లు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టుల్లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా నూతన కోర్టులకు జడ్జిలను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కల్పించేలా న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో విశాలమైన స్థలం ఉందని సబ్ కోర్టు, జిల్లా కోర్టును సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి



హైకోర్టు న్యాయమూర్తులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యాయమూర్తులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా జడ్జి టీ.శ్రీనివాస రావు, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, జిల్లా లోని పలు కోర్టుల న్యాయమూర్తులు, రామగుండం సీపీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రరావు, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు దివాకర్ రావు , మాధూరి ఆంజనేయులు, బాలకిషన్ ప్రసాద్, శ్రీనివాసరావు, పడాల శ్రీరాములు, అకారపు సరోత్తం రెడ్డి, వొద్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, మామిడిపల్లి శరత్ కుమార్ గుడ్ల వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం

**- వార్డుల వద్ద ప్రచార జోరు**

**- ఈసారి పెద్ద ఎత్తున నామినేషన్లు వేసిన యువత**

**- సీనియర్లకు సైతం ముచ్చెమటలు పట్టిస్తున్న యువత పాత్ర**

**- డిమాండ్స్ చెప్పండి అంటున్న సర్పంచ్ అభ్యర్థులు**

**రామడుగు,డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** మండలానికి వెలుపల నుంచే కనిపించే రద్దీ పల్లెల్లో అడుగుపెట్టగానే మొదలయ్యే ప్రచార ఘోష... ప్రతి ఇంటి ముందు గుమ్మిగుడి గుసగుసలాడే మహిళలు.. చెరువు బండమీద రాజకీయ చర్చలు... ఇదే ఇప్పుడు గ్రామాలకు మరోసారి మొదలైన పంచాయతీ ఎన్నికల. సాధారణంగా నిశ్శబ్దంగా ఉండే ఈ పల్లెలు, ఎన్నికల సీజన్ లో మాత్రం పండగ వాతావరణంలోకి జారిపోతున్నాయి. పగలు పోస్టర్లతో అలంకరించిన వీధులు, రాత్రి వరకు డప్పుల మూతలతో ప్రచార బృందాలు. పల్లెల్లో ఉదయం ప్రచారంతో బిజీబిజీగా ఉన్న యువత రాత్రి అయితే సిట్టింగ్లతో మందు,విందు, చిందులేస్తున్నారు. **– వార్డుల వద్ద ప్రచార జోరు**:ఉదయం నుంచి వార్డు సభ్యులకు ఇప్పుడు పెద్ద పెద్ద సభలుగా మారాయి. అమ్మ ఈసారి మా రోడ్డ పక్కన లైట్లు వేయిస్తా, నేటి సమస్య తీరుస్తానంటూ వార్డు సభ్యులు ఓటర్లకు గాలం వేస్తున్నారు. ఉదయం ప్రచారంలో మునిగిపోయిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు సాయంకాలానికి సోషల్ మీడియా వేదికగా పలు రకాల వాగ్దానాలతో కూడిన పోస్టులను తమ అనుచరుల చేత పోస్ట్ చేయిస్తున్నారు. కంటిమీద కునుకు లేకుండా గ్రామాలలోని పలు కుల సంఘాల నాయకులను పర్సనల్గా కలుస్తూ పలు వాగ్దానాలకు తెరలేపుతున్నారు.**-పెద్ద ఎత్తున నామినేషన్లు వేసిన యువత**:ఎన్నికలలో భాగంగా మండలంలో యువత పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. సీనియర్లకు సైతం ముచ్చటలు పట్టిస్తూ సోషల్ మీడియానే అస్త్రంగా చేసుకొని పోస్టుల మీద పోస్టులు పెడుతూ తగ్గేదే లేదు అన్నట్లుగా సీనియర్లకు పోటీ ఇస్తున్నారు. దీంతో సీనియర్ లీడర్లు తమ కుల సంఘాల డిమాండ్స్ ఏంటో చెప్పండి అంటూ వారి వారి డిమాండ్లను స్వీకరిస్తున్నారు. మొత్తం మీద పల్లెలు పండుగ వాతావరణం లోకి వెళ్ళాయి అన్నట్లుగా కనిపిస్తున్నాయి.

# మల్యాల గ్రామసర్పంచిగా కాసర్ల మల్లారెడ్డిని గెలిపించాలని


**మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ప్రచారం**



**కాల్వశ్రీరాంపూర్డిసెంబర్6(ప్రజాజ్యోతి):** కాల్వశ్రీరాంపూర్మండలంలోని మల్యాల గ్రామ సర్పంచ్ గా కాసర్ల మల్లారెడ్డి బ్యాట్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ఆదివారం రోజున ఇంటింటా. ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈయన ప్రచారంతో గ్రామంలో భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు. కూనారపు రమేష్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌదీలో గుంటుపల్లి చెరువు తండా వ్యక్తి గుండెపోటుతో మృతి

**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 6( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని గుంటపల్లి చెరువు తండా కు చెందిన రవి బతుకుతెరువు కోసం 6 నెలల క్రితం సందర్శక వీసాపై వెళ్లాడు శనివారం రోజు 11 గంటల సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడని కుటుంబం కుటుంబానికి సమాచారం అందించారు. గ్రామ మాజీ సర్పంచ్ పుణ్య నాయక్, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక ,కిషన్ గ్రామస్తులు కేటీఆర్ కి సమాచారం నీ ఫోన్లో తెలియజేశారు. కేటీఆర్ స్పందిస్తూ సౌదీ రాయబార కార్యాలయం సిబ్బందితో మాట్లాడి త్వరగా మృతదేహాన్ని స్వస్థలానికి చేరడానికి అన్ని ఏర్పాట్లు చేస్తానని ఫోన్లో కుటుంబ సభ్యులకు తెలిపారు .వారిని ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## నాకు ఓటు వేయండి అభివృది ఏంటో నేను చేసి చూపిస్తా

**తాజా మాజీ వైస్. ఎంపీపీ. సర్పంచ్ అభ్యర్థి. జూకంటి శిరీష.**



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** నాకుమీఓటువేసిసర్పంచ్‌గా గెలిపిస్తే నాకున్న రాజకీయ అనుభవంతో. గ్రామం అభివృద్ధి చేసి .చూపిస్తానని. సర్పంచ్ అభ్యర్థి జూకంటి శిరీష శనివారం రోజున ఇంటింటా తమ కత్తెర గుర్తును చూపిస్తూ. ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రచారంతో భారీ స్పందన లభించింది. మహిళలు. పెద్ద ఎత్తున తరలి వచ్చి. నీరాజనం పలుకుతున్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## అవకాశం ఇవ్వండి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుత

**ధర్మారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మిర్యాల్కర్ బాలాజీ**



**కోనరావుపేట: డిసెంబర్.06(ప్రజా జ్యోతి):** ఒక్కసారి అవకాశం ఇస్తే ధర్మారం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా నిలుపుతానని భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి మిర్యాలకర్ బాలాజీ తెలిపారు కొనరావుపేట మండలం ధర్మారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పని చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు గ్రామ సమగ్ర అభివృద్ధికి కేంద్రం ద్వారా ప్రత్యేక నిధులు వెచ్చించి గ్రామాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని పేర్కొన్నారు మౌలిక సదుపాయాల కల్పనకు ముందుంటానని ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 6( ప్రజాజ్యోతి):**నగరంలోని సప్తగిరి కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తనిఖీ చేశారు.హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టర్ లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పరామేన్స్ ని ఏఎన్ఎం వారీగా అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు పనితీరును సమీక్షించారు. అధిక రక్తపోటు షుగర్ పరీక్షలు చేసి నిర్ధారణ అయిన వారందరికీ ప్రైవేటు మందులు కాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న మందులు వారికి అందజేస్తూ వాటిని వాడుకుని ఖర్చులు తగ్గించు కొనేటట్లు అవగాహన కలిగించాలన్నారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ 100% పూర్తి చేయాలన్నారు. రిఫరల్ కేసులను ఫాలో అప్ చేస్తూ వారికి అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎన్ సి డి డాక్టర్ ఉమా శ్రీ, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాఫీర్ హుస్సేన్, సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు భద్రత,మనోధైర్యం కల్పించడమే మా లక్ష్యం

**ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి**



**గోదావరిఖని , డిసెంబర్ 6(ప్రజా జ్యోతి):** ప్రజలకు భద్రత,మనోధైర్యం కల్పించడమే తమ లక్ష్యమని గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు.బ్లాక్ డే సందర్భంగాగోదావరిఖని1పోలీసులుఅలర్ట్అయ్యారు.గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి నేత ృత్వంలో శనివారం పట్టణంలో విస్త ృతంగా తనిఖీలు నిర్వహించారు.నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్,జాగిలాలతో తనిఖీలు చేపట్టారు.జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు.గోదావరిఖని బస్టాండ్,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి,లక్ష్మి నగర్ వ్యాపార సముదయాలు,రమేష్ నగర్,అడ్డగుంట పల్లితో పాటు వివిధ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.ప్రతి ప్రాంతాన్ని క్షుణ?ంగా సోదా చేశారు.నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు.బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపింది.అనుమానం వచ్చిన వస్తువులను బ్యాగ్ లను జాగిలాలతో సోదాలు చేశారు.ఈ తనిఖీలలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,బాంబు స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ సమాజానికి మార్గ నిర్దేశకుడు భీంరావ్ అంబేద్కర్

**-ఆయన ఆశయాలకై పనిచేసేది హిందువులు మాత్రమే -విశ్వహిందూ పరిషత్ జిల్లాకార్యదర్శి సత్యం**



**పెద్దపల్లి జిల్లాప్రతినిధి డిసెంబర్06, (ప్రజాజ్యోతి):** హిందూ సమాజానికి మార్గ నిర్దేశకుడు బాబా సాహెబ్ అంబేద్కరని, ఆయన ఆశయ సాధనకోసం పనిచేసేది హిందూ సమాజమేననివిశ్వహిందూపరిషత్‌జిల్లాకార్యదర్శి నాగులమల్యాల సత్యం అభిప్రాయం వ్యక్తం చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విహెచ్పి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సత్యం మాట్లాడుతూ, దేశంలోని మహోన్నత వ్యక్తులలో ప్రముఖమైన వ్యక్తిగా, రాజ్యాంగ నిర్మాతగా, సబ్బండ వర్గాలకు ఆశాకిరణముల అంబేద్కర్ నిలిచారని పేర్కొన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో సమాజానికి మంచిని బోధిస్తూ, సమాజాన్ని సంఘటన చేస్తూ, దేశవ్యతిరేకులపై హిందూ సమాజం పోరాడుతుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించి ఆచరణలోపాటించేదికేవలంహిందూసమాజమేనని, రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ హింసకు పాల్పడుతున్న వ్యక్తులే రాజ్యాంగాన్ని తామే రక్షిస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కేవలం ఒక జాతికి, ఒక కులానికి అంబేద్కరును ఆపాదించడం పట్ల సత్యం అసహనం వ్యక్తం చేశారు. అంబేద్కర్ భరతజాతి సంపదని, సమాజం మొత్తానికి నాయకునిగా గౌరవించుకోవాల్సిన బాధ్యత సమాజం పైన ఉందన్నారు.ముఖ్యఅతిథిగా స్వామి పాల్గొనగా ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె మహేందర్, రావికంటి మురళీమోహన్, బొమ్మకంటి రవి, ఠాకూర్ తారభాయి, శ్రీవాణిరెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో జాగ్రత్తలు పాటించాలి

**-గ్రామీణ పోలీసుస్టేషను సందర్శించిన సీపీ**




**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, డిసెంబర్06, (ప్రజాజ్యోతి):** సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా విధులు నిర్వహించాలని రామగుండం పోలీసు కమీషనరు అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం పెద్దపల్లి రూరల్ పోలీసుస్టేషనును సందర్శించిన ఆయన స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఎన్నికల సరళి, నామినేషన్ కేంద్రాలు వద్ద బందోబస్తు, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్ల కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క ృషి చేయాలని తెలిపారు. పోలీసుస్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని సీపీ ఆకాంక్షించారు.

# ఆత్మాహుతికి పాల్పడ్డ ఈశ్వరాచారికి రూ.కోటి పరిహారమివ్వాలి

**-బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ ఉషా డిమాండ్-కలెక్టరుకు వినతిపత్రం సమర్పణ**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 06, (ప్రజాజ్యోతి):** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హైదరాబాద్‌లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం రూ.కోటి ఎక్స్?గ్రేషియా చెల్లించాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉషా డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి బీసీల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్యసమాజానికి సిగ్గుచేటన్నారు. అంతేకాకుండా బీసీ రిజర్వేషన్లను కోరుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన హత్యేనని ఆమె ఆరోపించారు. ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ ఈశ్వరాచారి కుటుంబానికి రూ.కోటి ఎక్స్?గ్రేషియాతో పాటుగా వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వారి పిల్లలకు పీజీ వరకూ ప్రభుత్వ ఖర్చులతో విద్యాభ్యాసం చేయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటంకాదని, ఆ పార్టీలనే బొందపెట్టాలని పిలుపునిచ్చారు. బీసీలను సంఘటితం చేస్తూ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని పేర్కొన్నారు. ఇందుకుగాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమబాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య, సిరవేని స్వప్న, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేని రవి, విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** ?కరీంనగర్ పోలీస్ కమీషనరేటు కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హోంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హోంగార్డుల అమూల్య సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశం ఇచ్చారు.?ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ, హోంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఉదౌటించారు. మన దేశంలో ఈ వ్యవస్థను 1946లో బాంబేలో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.?"అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన, సమర్థవంతమైన బందోబస్తు విధులు, ప్రజా రక్షణ చర్యల్లో హోంగార్డుల సేవలుఅమూల్యం"అనిసీపీకొనియాడారు.?విధుల్లో అంకితభావం, ప్రతిభ కనబరిచిన హోంగార్డులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.?ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ మరియు ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో శారీరక సామర్థ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందించడంలోతోడ్పడతాయనిసీపీ పేర్కొన్నారు.?ఈకార్యక్రమంలోఅదనపుడీసీపీలువెంకటరమణ,భీంరావు,ఏసీపీలువిజయకుమార్,వెంకటస్వామి,యాదగిరిస్వామి, హోంగార్డు ఆర్.ఐ. శ్రీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రహస్యాన్ని కాపాడండి

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్**



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 6(' జాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేటట్లు ఏర్పాట్లు చేయాలని అందుకోసం "ఓడి"(ఆన్ డ్యూటీ) సౌకర్యాన్ని కల్పించాలని కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ కు కలిసి వినతి పత్రం అందజేశారు.పోస్టల్ బ్యాలెట్ వేసేటప్పుడు బ్యాలెట్ పేపర్ పై పెన్నుతో రైట్ మార్క్ చేసే పద్ధతికి బదులుగా "స్వస్తిక్ మార్క్" ఉన్న ముద్ర తోటి మాత్రమే ఓటింగ్ వేసేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.పెన్నుతో టిక్ చేయడం, రైట్ మార్క్ చేయడం వల్ల "రహస్య ఓటింగ్"కు భంగం కలుగుతుందని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు సమయంలో బ్యాలెట్ బాక్స్ ఓపెన్ చేసినప్పుడు పోస్టల్ బ్యాలెట్ లను జనరల్ ఓట్లతో కలపాలని, ఇలా చేయడం వల్ల" రహస్య ఓటింగ్"ను కాపాడినట్లు అవుతుందని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దివ్యాంగులైన ఉద్యోగ ఉపాధ్యాయులు, ఫీడింగ్ మదర్స్, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు గ్రామపంచాయతీ ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 6( ప్రజాజ్యోతి):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగానగరంలోని కోర్ట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికిజాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పూలమాలవేసి ఘనంగానివళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూభారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాగ ృతి నాయకులు చంటి శ్రీనివాస్, జంగ అపర? సాగర్, కుతాడి శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, శ్రీరాముల రమేష్, హుస్నాబాద్ రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# టి డి పి ఆధ్వర్యంలో అంబెడ్కర్ కు ఘన నివాళి



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 6( ప్రజాజ్యోతి):** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కోర్టు చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు తరలివచ్చి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవునూరి దయాకర్ రావు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బాల గౌడ్ ఐటీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సందబోయిన రాజేశం పార్లమెంటు అధికార ప్రతినిధి లంక భాస్కర శర్మ సీనియర్ టిడిపి నాయకుడు దాసరి రామక ృషా?రెడ్డి కనకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిగ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు**

**కార్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివ ృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రజలను శనివారం రోజున కోరారు. కార్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ అంకంపల్లె మడిపల్లి ఆశన్న పల్లె లక్ష్మీపురం రాయపేట తదితర గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి

### సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష

మూర్తిఎల్లారెడ్డిపేటడిసెంబర్6(ప్రజాజ్యోతి):ఎల్లారెడ్డిపేటమండలంలోని



రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ వద్ద గల బాబాసాహెబ్ అంబేద్కర్ కు శనివారం రోజు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాచర్ల తిమ్మాపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ క ృష?మూర్తి శర్మ పూలమాలలు వేసి వారికి నివాళి అర్పించి మంచి రాజ్యాంగ నిర్మాతని నేటికీ 70 సంవత్సరాలు దాటిన రాజ్యాంగంలోని ప్రతి అంశానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయిచిన్న రాష్ట్రాలకు అభివ ృద్ధికి అనుకూలమని సోషలిస్టు భావాలు కలిగి తన రాజ్యాంగం నేటికి ఎంతో ప్రజలకు ఉపయోగపడుతుందని వారి ని కొనియాడారు.

## విజయం దిశగా దూసుకెళ్తున్న చిందం మహేష్





రామగిరి, డిసెంబర్ 06 (ప్ర జా జ్యో తి ): రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పన్నూరు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చిందం మహేశ్ విజయం దిశగా ప్రచారంలో వేగం పెంచారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరించడంతో పాటు, అభివ ృద్ధి పట్ల తన ప్రణాళికలను వివరించారు. ముఖ్యంగా సింగరేణి పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన సెంటినరీ కాలనీలో సింగరేణి కార్మికులు, అధికారులు మాత్రమే కాకుండా అసంఘటిత కార్మికుల నుండి కూడా ఆయనకు పూర్తి మద్దతు లభిస్తున్నట్లు తెలుస్తోంది. పల్లె ప్రజలకు అవసరాలేంటో, సమస్యలేమిటో తెలిసిన నాయకుడిగా చిందం మహేశ్‌ను స్థానికుల మన్ననలు పొందుతున్నారు. పన్నూరు గ్రామ అభివ ృద్ధితో పాటు, శు ద్ధి జలాలు, డ్రైనేజీ, సెంటినరీ కాలనీలో మౌలిక వసతుల అభివ ృద్ధి ఇవన్నీ ముఖ్య లక్ష్యాలుగా తీసుకొని చిందం మహేష్ ప్రచార బ ృందాలతో కలిసి ముందుకెళ్తున్నారు. అసంఘటిత కార్మిక కుటుంబాల సమస్యలు స్వయంగా తెలుసుకున్న మహేశ్, వారి జీవన ప్రమాణాల పెంపుకే ప్రధాన ప్రాధాన్యం కల్పిస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలకు ఏది కావాలన్నా అందుబాటులో ఉండే నాయకుడిగా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్న చిందం మహేశ్ విజయం దిశగా దూసుకెళ్తున్నారని కాంగ్రెస్ స్థానిక నాయకులు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. పన్నూరులో ఈసారి మార్పు ఖాయం అంటూ యువత, మహిళలు కూడా ఆయనకు తోడవుతున్నారు. ఎన్నికల వేళ మహేశ్ లభిస్తున్న ప్రజామద్దతుతో మరింత బలపడుతున్న ప్రచారం, గ్రామ మొత్తాన్ని తన వైపుకు తిప్పిస్తోందని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్

గంగాధర డిసెంబర్ 06:(ప్రజా జ్యోతి):గంగాధర మండలంలోని




మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న పోలింగ్ జరగనుండగా, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కురిక్యల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాలను శనివారం కరీంనగర్ జిల్లా ఎన్నికల జనరల్ ఆబ్జర్వర్ సందర్శించి...పోలింగ్ గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో డి. రాము, ఎంపీఓ ప్రత్యూష, కార్యదర్శులు గౌరీ రమేష్, లచయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన కొండాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్

### -కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొండాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం రాజయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు.అనంతరం తోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కొంతమంది నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనకు కనీస గుర్తింపు లేకుండా చేశారని,దీంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు.గ్రామ అభివ ృద్దే లక్ష్యంగా,ప్రజాసేవే ధ్యేయంగా ఒక కొత్త ఆశయంతో ముందుకు వస్తున్న యువకుడు కొండాపూర్



సర్పంచ్ అభ్యర్థి మార్క రాజ్ కుమార్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మంత్రి పొన్నం ప్రభాకర్ కు అప్పగిస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. తోడేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### డిఎస్పీ నాగేంద్రచారి

ఇల్లంతాకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసుల ఫ్లాగ్ మార్చ్‌జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం ఇల్లంతాకుంట మండలంలో మరియు కందికట్కూరు.గ్రామంలోఫ్లాగ్‌మార్చ్‌నునిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరైతమఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ ద ృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారంవారిపైకేసులునమోదుచేసిచర్యలుతీసుకోవడంజరుగుతు



ందనితెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ లు అశోక్, ఉపేంద్ర చారి ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ ఘన నివాళులు

**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గంలో సాగాలనే పిలుపునిచ్చారు. “జై భీమ్” నినాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జూపాక రామచందర్, ఏఐటీసీ నాయకులు మొండయ్య, కనకయ్య, బీఎస్పీ నాయకులు



జనగామ రవికుమార్, శంకర్ దయాల్, గట్టయ్య, పోలు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి. బి.పుష్పలత

**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలందరూ డిసెంబర్ 21న జరిగే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి. బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీసు అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ




సమావేశంలో అదనపు జిల్లా ఎస్పీ శ్రీ.డి.చంద్రయ్య, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల ఇన్చార్జి కార్యదర్శి శ్రీ. పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ శ్రీ.అజయ్ కుమార్ జాదవ్, డీఎస్పీ నాగేంద్రచారి, మేజిస్ట్రేట్లు, ప్రవీణ్, స ృజన, జ్యోతిర్మయి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ఘనంగా మహా పడిపూజ

**ముస్తాబాద్,డిసెంబర్ 6( ప్రజా జ్యోతి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో శనివారం రోజున మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. నిజామాబాద్ వాస్తవ్యులు లింగన్న గురుస్వామి మొక్కు మేరకు, ఆలయంలోని శాంతి స్వరూపులు రాజు గురుస్వామిచే అభిషేకం, అన్నదానం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఈ ప్రత్యేక పూజలో అయ్యప్ప సివిల్ స్వాములు 200 మంది, మాలాదారులు 300 మంది, అలాగే గురుస్వాములు, కన్యస్వాములు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో ఆలయం నిండిపోయింది.నిజామాబాద్, సిద్ధిపేట, సిరిసిల్ల, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, దుబ్బాక తదితర ప్రాంతాల నుండి సుమారు 500 మంది భక్తులు వచ్చి పూజల్లో పాల్గొన్నారు.లింగన్న గురుస్వామి మాట్లాడుతూ,20 సంవత్సరాలుగా గురుస్వామి ఆధ్వర్యంలో ఇక్కడికి వచ్చి నా మొక్కులు చెల్లించుకుంటున్నాను. ఈసారి కూడా మహా పూజలో పాల్గొనడం ఆనందంగా ఉంది” అని తెలిపారు.

# మొట్లపల్లి గ్రామ సర్పంచిగా నలుగురు. గెలుపే వరిదో






**కాల్వ శ్రీరాంపూర్ .డిసెంబర్ 5(ప్రజా జ్యోతి):** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచిగా నలుగురు బరిలో నిలిచారు. ఇందులో అధికార కాంగ్రెస్ పార్టీ .అభ్యర్థులు ముగ్గురు ఒక్కరు .టిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గా పనిచేస్తున్న అనుముల రాంప్రసాద్ .మాజీ సర్పంచ్ లుగా పనిచేసిన .తుల మనోహర్రావు. కోమల మల్లమ్మ .బరిలో నిలువగా ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారుడిగా బొమ్మ శ్రీనివాస్ లు బరిలో నిలిచారు. గతంలో మాజీ సర్పంచులు గా పనిచేసిన కోమల మల్లమ్మ తుల మనోహర్రావు లు. గతంలో సర్పంచులుగా గ్రామ అభివ ృద్ధికి పాటు పడ్డామని మాకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని. ఓటర్లను కలుస్తూ ముమ్ము రంగ ప్రచారం చేస్తున్నారు.అనుముల రాంప్రసాద్ నన్ను ఆశీర్వదించి ఓట్లేసి గెలిపిస్తే అభివ ృద్ధి ఏంటో .చూపిస్తానని ఓటర్లను కలుస్తూ ప్రచారం చేస్తున్నాడు. బొమ్మ శ్రీనివాస్ తనదైన శైలిలో తన గుర్తుతో ముమ్మర ప్రచారం చేస్తున్నాడు ప్రజలు మాజీ సర్పంచులుగా పనిచేసిన కోమలమల్లమ్మ తుల మనోహర్ రావులకు వారి సేవలను గుర్తించి ఓట్లు వేసి గెలిపిస్తారో లేదా నూతనంగా బరిలో నిలిచిన అనుముల రాంప్రసాద్ బొమ్మ శ్రీనివాసులకు పట్టం కడుదురో వేచి చూడాల్సిందే? ఒకే కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక రికి మద్దతు తెలిపితే మరొకరికి కోపమని కొందరు మౌనం పాటించగా. మరికొందరు తమకు ఇష్టమైన వారికి మద్దతుగా నిలుస్తున్నారు. ఏదేమైనాప్పటికి. గ్రామంలో అభ్యర్థులపై. ప్రజల్లో తీవ్ర చర్చ నడుస్తుంది.

# డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి ఘన నివాళులు - పెద్ద సంఖ్యలో ప్రజలు నాయకులు పాల్గొన్నారు

**ముస్తాబాద్, డిసెంబర్ 06( ప్రజా జ్యోతి ):** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించారు. సమానత్వం, న్యాయం, విద్యకు అంబేద్కర్ గారు అందించిన సేవలు అపారమని కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమాజ అభివ ృద్ధికి శాశ్వత దిశానిర్దేశమని, ప్రతి పౌరుడు ఆయన విలువలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యువత,



మహిళలు, స్థానిక సంఘ ప్రతినిధులు కూడా పాల్గొని అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు రద్దుకు కుట్ర

**- టీబీజీకేఎస్ ఒకరోజు దీక్షలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మికుల కార్పొరేట్ మెడికల్ బోర్డును నిర్వీర్యం చేస్తున్న యాజమాన్యం వైఖరికి తీవ్ర నిరసనగా గోదావరిఖని ఆర్జీ-1 జీఎం కార్యాలయం ఎదుట తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఒకరోజు దీక్ష నిర్వహించారు. తండ్రికొడుకు భర్తీ రద్దుతో పని చేయలేని ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్పొరేట్ మెడికల్ బోర్డు గత కొంతకాలంగా ఉద్దేశపూర్వకంగా బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, 9 నెలల్లో రెండు బోర్డుల్లో 184 మందిలో కేవలం 27 మందినే అన్‌ఫిట్ చేస్తూ, బైపాస్ సర్జరీ, పక్షవాతం వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కార్మికులను కూడా



ఫిట్‌గా చూపడం అన్యాయం అని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, యాజమాన్యం మరియు గుర్తింపు సంఘం కలిసి కార్మికుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించిన వారు సమస్య పరిష్కారం వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. నిరసనలో మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పుట్ట మధుకర్ తో పాటు టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజీ రెడ్డీ, నాయకులు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**మానకొండూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** మానకొండూర్ మండల కేంద్రంలో శనివారం బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మడుపు ప్రేమ్ కుమార్, ఇస్కుల్ల అంజి, రోడ్డ అంజి, నెల్లి శంకర్ లు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# మల్కపేటలో మద్యం పట్టివేత

**కోనరావుపేట: డిసెంబర్.06(ప్రజా జ్యోతి):**కోనరావుపేట



మండలంలోని మల్కపేటలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులుపట్టుకున్నారు. మల్కపేట గ్రామానికి చెందిన బొర్రదినేశ్ %ూ29ు% 7981 నంబర్ గల కారులో శుక్రవారం మద్యాన్ని తరలిస్తుండగా కరీంనగర్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై ఎంఏ మజీద్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు.సుమారు రూ.30 వేల విలువగల మద్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మద్యం తరలించడంపై పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**తహసిల్దార్ నవీన్ కుమార్**

**చొప్పదండి, డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి లయన్స్ క్లబ్, లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని తహసిల్దార్ పి.నవీన్ కుమార్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు పదివేల రూపాయలు విలువ



గల స్టీల్ ప్లేట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మీకాంతం, సెక్రటరీ రాము, కోశాధికారి జగన్, క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి రాజు, రీజియన్ చైర్మన్ జితేందర్, జోన్ చైర్మన్ రవి, క్యాబినెట్ సభ్యులు ఆనందం, డిస్టిక్ కోఆర్డినేటర్లు వల్లాల క ృష? హరి, లక్ష్మయ్య, సభ్యులు సుధాకర్, శ్రీనివాస్, రాజేష్, అంజయ్య, శివకుమార్, లక్ష్మణ్, సాంబమూర్తి, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు గణ నివాళులు అర్పించిన కొనయ్యపల్లి నాయకులు

**వేములవాడడిసెంబర్ 6 ప్రజాజ్యోతి :**వేములవాడ పట్టణం లోనికొత్తగా



ఏర్పాటు అయినా మున్సిపల్ వా ర్డ్ కొనాయ్యపల్లి లో మాజీ సర్పంచ్ లు అయిన సాయిని అంజయ్య డాక్టర్ సాయిని అంజయ్య దుర్మట్ల వెంకటరెడ్డి అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఇట్టి కార్యక్రమం లో వార్డ్ పెద్దలు పాలుగోన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కోనరావుపేట: డిసెంబర్.06(ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని బీఎస్పీ నాయకుడు బొడ్డు మహేందర్ అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు ధర్మారం పలు గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను గ్రామస్తులు, యువజన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... అంబేద్కర్ అందించిన రాజ్యంగా హక్కులను వినియోగించుకోవాలన్నారు. రాజ్యాధికారం లక్ష్యంగా బహుజనులంతా ఏకం కావాలన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిర్యాల్కర్ బాలాజీ పొన్నం పరశు రాములు,ఇప్ప రాములు,ఆసరి రాజ్ కుమార్,శ్రీరాముల బాబు, కొమ్ము ఎల్లయ్య,దేవరాజు, అరుణ్,ప్రశాంత్, అభిషేక్, విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు



**కోనరావుపేట: డిసెంబరు.06(ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవికుమార్ శనివారం పరిశీలించారు. కోనరావుపేట మండలంలోని కొలనూరు, మర్తనపేట లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవికుమార్ సందర్శించారు. అధికారులకుపలుసూచనలుచేశారు. ఈకార్యక్రమంలోఎంపీడీవోస్నిగ్ధ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు అంబేద్కర్: ఎంపీడీవో డి. రాము

- ఊరూరా వర్ధంతి

-నివాళులర్పించిన అధికారులు, నాయకులు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని గంగాధర మండల ఎంపీడీవో డి. రాము అన్నారు. మధురానగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి మధుర నగర్ పంచాయతీ కార్యదర్శి బి. సాయిలుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించా రు.



అంబేద్కర్ క్రీడా మైదానంలో అంబేద్కర్ విగ్రహానికి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ బీ శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ స్ఫూర్తి తో నేటి యువత ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించలని ఆయన కోరారు. గ్రామాలలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ సంఘ నాయకులు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ చిత్రపటాలకు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన సర్వరాజు పల్లి అంబేద్కర్ సంఘం నేతలు

**కోరుట్ల రూరల్ ప్రజాజ్యోతి ప్రతినిధి డిసెంబర్ 6:** కోరుట్ల మండలం సర్వరాజు పల్లి గ్రామంలో 70 వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవ మరవరానిదని , అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తోగరి చంద్రమౌళి,చింతల గంగాధర్, తోట గంగాధర్, తోట సర్వయ్య, కొక్కు తిరుపతి,



నత్తి రాజ్ కుమార్, కొక్కు గంగారెడ్డి,ఒట్టే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలపోచమ్మ వీధిలో సౌకర్యాలు కల్పించండి

### -మున్సిపల్ కమీషనరుకు మంథని నర్సింగ్ వినతి

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి డిసెంబర్06, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి మున్సిపల్ 31వవార్డు పరిధిలోని ముత్యాలపోచమ్మ వీధిలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంథని నర్సింగ్ మున్సిపల్ కమీషనరు ఆకుల వెంకటేషుకు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు నిత్యం శ్రీశ్రీశ్రీ ముత్యాలపోచమ్మ దేవాలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వస్తుంటారని తెలిపారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఆలయానికి వచ్చే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ చెడిపోయాయన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి ఆలయానికి వచ్చే సిసి రోడ్లను పునర్నిర్మించాలని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని, ఆలయం వద్ద హైమాస్ విద్యుత్ దీపాలు అమర్చాలని కమీషనర్



దృష్టికి తీసుకెళ్ళినట్లు నర్సింగ్ తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**తిమ్మాపూర్ డిసెంబర్ 6 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,విశ్వవిజ్ఞాని,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశానికి దశ,దిశ చూపిన మహనుభావుడని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి అన్నారు.నేడు అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి న్యాయశాఖ మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని, బడుగు బలహీన వర్గాలకు బీసీ, మైనార్టీలకు,ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ఎస్సీ,ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలో హక్కులు కల్పించారని అన్నారు. స్వేఛ్ఛా సమానత్వం కోసం తుదిశ్వాస వరకు పనిచేశారని గుర్తు చేశారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అంటరానితనం, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసి,కోట్లమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు వంతడుపుల సంపత్, మాతంగి లక్ష్మణ్,పారునంది జలపతి, అంబాల సతీష్, కోయడ మురళి, సముద్రాల మల్లేష్, ఎల్కతుర్తి అనిల్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపెల్లి అంబేద్కర్ యువజన సంఘము లో అంబేద్కర్ కు నివాళులు అర్పించిన మరిపల్లి వాసులు

**వేములవాడ డిసెంబర్ 6: ప్రజాజ్యోతి :** వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు మరియు గ్రామ లోని పెద్దలు మరియు మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు మాజీ సర్పంచ్ కట్కూమ్ మల్లేశం సర్పంచ్ అభ్యర్థులు మారం లక్ష్మి మరియు ఇల్లేందుల ప్రణీత్ వెలుపుల రాజు ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారియొక్క వర్ధంతి ని ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమం లో చింతలకోటి రవి,మానుపటి పర్శరాములు,గాలి ప్రవీణ్, గొర్రె మనోహర్ ,పండుగ పద్మ, పూడూరి జాన్,మారం రాజేశం అసంపల్లి



దుర్గయ్య, ప్రణయ్ పారం కొండయ్య, పూడూరి శ్రీను తదితరులు పాలుగోన్నారు.

# ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించలని

### ఓటర్లను అభ్యర్థిస్తున్న సుధటి రవీందర్ రావు

**ముత్తారం,డిసెంబర్ 06(ప్రజా జ్యోతి):** ముత్తారం మండలకేంద్రంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుధటి రవీందర్ రావు పోటీలో ఉన్నారు.ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని, ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు సేవలందిస్తామని తెలిపారు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా పనిచేస్తానని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.గ్రామానికి వచ్చేనిధులతో అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని మీకు మాటిస్తున్నానని గ్రామ ప్రజలకు తెలుపుతూ బ్యాటు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతూ భారీగా మహిళలతో



ప్రచారం నిర్వహిస్తు ముత్తారం గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమం పండ్ల, బ్రెడ్ వితరణ

**కరీంనగర్ కలెక్టరేట్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి :** శనివారం రోజున లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో,శ్రీమతి బొక్కల మనీషా ( యు ఎస్ ఏ ) బొక్కల సాయికిరణ్ పటేల్ (యూ ఎస్ ఏ) పెళ్లి రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మకల్ సెంటర్ లైటింగ్ ఇటుక బట్టీల వద్ద బాల, బాలికలు మరియు వలస కూలీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పిల్లల్లో సంతోషం నింపుతూ హ ృదయపూర్వకంగా సేవలు అందించారు.తదుపరి వీరబ్రహ్మేంద్ర వ ృద్ధాశ్రమం (హౌసింగ్ బోర్డ్ కాలనీ) నందు వ ృద్ధుల కోసం అల్పాహారం వితరణ నిర్వహించగా, అక్కడి వ ృద్ధులు ఆశ్రమాన్ని సందర్శించిన సభ్యులను ఆశీర్వదించారు. అనంతరం ప్రభుత్వ వయోవ ృద్ధుల మరియు దివ్యాంగుల వసతి గ ృహం, కారణగడ్డ వద్ద కూడా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ మానవతా విలువలను ప్రతిబింబించినట్టు




నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ చింతల లావణ్య, కిషన్ పటేల్, బొక్కల రేణుక %--% జయరాం పటేల్, బోక్కాల హనుమక్క ఇతర సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తమ మద్దతు, సహకారం అందించిన అందరికీ నిర్వాహకులు క ృతజ్ఞతలు తెలిపారు.

# అంబేడ్కర్ కు ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**మెట్ పల్లి, డిసెంబర్ 6, ప్రజా జ్యోతి:** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న, రాజ్యాంగ రచయిత, ప్రముఖ న్యాయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా విద్య ఉద్యోగ మరియు రాజకీయ లో రిజర్వేషన్ల ద్వారా పొంది ప్రస్తుతం లబ్ధి పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం నాగరాజు, ముస్లిం సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ వకీల్ , కాకతీయ లా కాలేజ్ విద్యార్థి ఇంతియాజ్ ,మేడిపల్లి గ్రామపంచాయతీ మాజీ సభ్యులు



పుప్పాల శంకర్,సీనియర్ రైతు నాయకులు మాసం సత్యనారాయణ, చింతలపేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బంటుపేట యువసేన ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

**మెట్ పల్లి, డిసెంబర్ 6, ప్రజాజ్యోతి:** బంటుపేట యువసేన ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంటుపేట కాలని లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా



బడుగు బలహీన వర్గాల ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారన్నారు.బడుగులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే ఆయన ఆలోచనలు అమలైనట్లని బడుగుల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ మాలల ఐక్యత సంఘం ప్రధాన కార్యదర్శి బిట్లుగు కార్తీక్, బంటుపేట నాయకులు కారం, నరేష్,గుమ్మడి విక్రమ్, కారం రాజేందర్, కంబ అశోక్, సొగల మల్లేష్ పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుదాం

**-మహిళా హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం**

**-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి**



**కరీంనగర్ కలెక్టరేట్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతూ రాజ్యాంగ విలువలను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి రాజ్యాంగ పరిరక్షణ కోసం కట్టుకట్టు తిరగాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి పిలుపునిచ్చారు. మహిళల హక్కులు, సమానత్వం, స్వేఛ్ఛ కోసం ఉద్యమాల జ్వాలలు మళ్లీ రగిలించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రా భవన్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం అమోఘమైన పోరాటం చేశారు. మహిళల పురోగతికి, సమానత్వానికి అనేక చట్టాలు రూపొందించారు. ఆయన చూపిన దారిలో నడిస్తేనే నిజమైన ప్రజాస్వామ్యం నిలుస్తుంది” అని ఆమె పేర్కొన్నారు.అంబేద్కర్ పోరాటస్ఫూర్తి నేటికీ కోటి మందికి ఆదర్శమై నిలుస్తోందని, ఆయన ఆలోచనలే కులమత భేదాలు లేని సమాన సమాజ నిర్మాణానికి పునాది అని తెలిపారు. “ఒక గుడి కడితే వెయ్యి బిక్షగాళ్లు, ఒక బడి కడితే వెయ్యి జ్ఞానాలు పుడతాయి” అనే అంబేద్కర్ మాటలు నేటికీ కాలాతీత సత్యాలని ఆమె అన్నారు. మహిళలపై హింస, అసమానతలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఐద్వా బలమైన ఉద్యమాలతో పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి చేని రోజా, జిల్లా కమిటీ సభ్యురాలు లక్ష్మీ, నాయకురాళ్లు మానస, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం రాజ్యాంగ విలువల పరిరక్షణకు నిబద్ధతతో ప్రమాణ స్వీకారం కూడా నిర్వహించారు.

# మహిళల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా

### పోతారం సర్పంచ్ అభ్యర్థి ధర్మపురి స్వప్న జలంధర్

**కథలాపూర్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** అందరి సహకారంతో గ్రామన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తామని, కత్తెర గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కథలాపూర్ మండలం పోతారం గ్రామసర్పంచ్ అభ్యర్థి ధర్మపురి స్వప్న జలంధర్ అన్నారు. శనివారం ఇంటింటా ప్రచారంలో భాగంగా గ్రామంలో పలువురిని కలిసి ఓట్లు అభ్యర్ధించారు. అనతరం మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి నిరంతరం క ృషి చేస్తానని గ్రామంలోని పలుసంఘల నాయకులు సహకారంతో ముందుకు సాగుతానని, గ్రామ అభివ ృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు, గ్రామ రహదారులు, శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చుడటం, యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా మౌలిక వసతులు, పాఠశాల,అంగన్వాడీల అభివ ృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేల క ృషి చేసుకుందామన్నారు. గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఓట్ల కోసం పాట్లు..

## ఇంటింటి ప్రచారానికి ఊపు

- కొడిమ్యాల మండలంలో అభ్యర్థుల మధ్య సైలెంట్ వార్- స్థానిక ఎన్నికల్లో యువతకు పెద్దపీట
- సోషల్ మీడియా వేదికగా హామీలు- రాజకీయ హీట్ పెంచుతున్న వాట్సాప్ వార్
- యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి- సమస్యల విన్నపాలు.. హామీల వర్షం
- ఎవరి గెలుపు?.. ఓటర్ల నిశ్శబ్దం



**కొడిమ్యాల,డిసెంబర్ 06,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలంలో గత వారం రోజులుగా ఎన్నికల వేడి గట్టిగానే కనిపిస్తోంది.ఓటర్లను ఆకట్టుకోవడానికి అభ్యర్థులు నానా ప్రయత్నాలు చేస్తూ ఇంటింటికీ తిరుగుతున్నారు.ఉదయం నుంచే వీధుల్లో ప్రచారాల హడావిడి కనిపిస్తుండగా,రాత్రి వరకు సమావేశాలు, చిన్న చిన్న ముచ్చట్లు, సమస్యల విన్నపాలు సాగుతున్నాయి.ప్రజల సమస్యలు తెలుసుకుంటామని, తమవద్దే పరిష్కారం ఉంటుందని హామీల వర్షం కురుస్తోంది. యువతను ఆకర్షించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, సోషల్ మీడియా ప్రచారాన్ని కూడా పెంచారు. ప్రతి ఓటు కీలకమవుతుండటంతో అభ్యర్థులు వార్డులవారీగా వ్యూహాలు మార్చుకుంటూ, ప్రతిఒక్కరి ఇంటి ముందు నిలబడి మద్దతు కోరుతున్నారు.ఓటర్ల మెప్పు పొందేందుకు అభ్యర్థుల మధ్య సైలెంట్ కాంపిటీషన్ కొనసాగుతుండగా%ొా% గ్రామాల్లో ఎన్నికల సందడి రోజురోజుకూ పెరుగుతోంది.**ఇంటింటి ప్రచారానికి ఊపు:** అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తున్నారు. "మాకు ఒక అవకాశం ఇవ్వండి%ొా% గ్రామ అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తాం" అని అభ్యర్థులు ప్రజల్ని ఒప్పించే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. **అభ్యర్థుల మధ్య సైలెంట్ వార్:** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ గ్రామాల్లో రాజకీయ ఉత్కంఠ పెరుగుతోంది.అయితే ఈసారి బహిరంగ జోష్ కంటే అభ్యర్థుల మధ్య 'సైలెంట్ వార్' ఎక్కువగా కనిపిస్తోంది. మాటల్లో కనిపించకపోయినా, వెనుకనే జరుగుతున్న వ్యూహాలు, సమావేశాలు, సమీకరణాలు పెద్ద చర్చనీయాంశంగా మారాయి.ప్రచార వేదికల్లో ఒకరినొకరు పొగిడినట్లు కనిపిస్తున్నా, అసలు పోరు మాత్రం లోపలే నడుస్తోందని గ్రామస్తుల మాట. ప్రతి అభ్యర్థి తన అనుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి సైలెంట్‌గా కదలికలు ప్రారంభించారు.**సోషల్ మీడియా వేదికగా హామీలు:** వార్డులు, కులాలు, యువత, మహిళలు, వికలాంగులు, పెన్షన్‌దారులు, రిటైర్డు ఉద్యోగుల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి మునుపెన్నడూ లేని విధంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఫేస్‌బుక్ అకౌంట్లు ప్రారంభించి అన్నివర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.**రాజకీయ హీట్ పెంచుతున్న వాట్సాప్ వార్:** సర్పంచు, వార్డుసభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓట్ల కోసం ఓటర్లకు ఆడియో, వీడియో రికార్డుల ద్వారా వేడుకోలు, విజ్ఞప్తులు సహా ప్రత్యర్థులపై పోస్టులు, కామెంట్లు పెడుతూ.. తనను గెలిపిస్తే గ్రామానికి చేసే పనులను హామీల రూపంలో వాట్సాప్ గ్రూపు ల్లో పెడుతున్నారు.**స్థానిక ఎన్నికల్లో యువతకు పెద్దపీట:** పంచాయతీ ఎన్నికల్లో ఈసారి యువత ముందంజలో ఉంది. యువ నాయకులు తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నాల్లో దూసుకెళ్తున్నారు.గ్రామాల్లో జరిగే చర్చల్లోనూ, సోషల్ మీడియాలో కనిపిస్తున్న వాతావరణంలోనూ యువత ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది.స్థానిక ఎన్నికల్లో ఈసారి యువకులకు పీఠం కట్టేలా కనిపిస్తున్నారు.**యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి:** గ్రామాల్లో యువత ఓట్లే కీలకమవడంతో అభ్యర్థుల వ్యూహాల్లో యువతకే ప్రత్యేక స్థానం లభిస్తోంది. క్రీడా మైదానాలు, రహదారులు, ఉపాధి అవకాశాలు వీటన్నింటిపై యువతతో చర్చిస్తూ వారిని తమవైపు తిప్పుకునే ప్రయత్నం సాగిస్తున్నారు. సోషల్ మీడియా ప్రచారాన్ని కూడా పెంచుతూ డిజిటల్ రంగంలో తమ బలం చాటుకోవాలని చూస్తున్నారు.**సమస్యల విన్నపాలు--హామీల వర్షం:** వర్షాలు తగ్గితే రోడ్లు, ఎండ పెరిగితే నీరు ప్రజల సమస్యలు ఎప్పుడూ ఆగవు. వీటిని విన్న అభ్యర్థులు పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని చెబుతున్నారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, రైతు సంఘాలతో మాట్లాడుతూ ప్రాధాన్యతా అంశాలను గమనిస్తున్నారు."ఈసారి మాకు నీ ఓటు చాలా అవసరం గ్రామాభివృద్ధి దిశలో మా పథకం స్పష్టంగా ఉంది" అంటూ వారి ప్రచారం సాగుతోంది.**ఎవరి గెలుపు? ఓటర్ల నిశ్శబ్దం:** గ్రామాల్లో ప్రచారం ఎంతగా కనిపిస్తున్నా%ొా% ఓటర్ల ముఖాల్లో మాత్రం నిశ్శబ్దతే ఎక్కువ. ఎవరు గెలవాలి? ఎవరు గ్రామం కోసం పనిచేశారు? అనే విషయాలపై ఓటర్లలో తనతానుగా చర్చలు జరుగుతున్నాయి. బయటికి వచ్చే మాటలు ఒకలా ఉన్నా అసలు నిర?యం మాత్రం పోలింగ్ రోజునే తెలుస్తుందంటున్నారు పెద్దలు.ఎన్నికల రోజు దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థుల ప్రచార యంత్రాంగం మరింత వేగం పెంచుతోంది. పాదయాత్రలు,సమూహ చర్చలు రానున్న రోజుల్లో ప్రచారం మరింత హెూరెత్తే అవకాశముంది.

# ఎల్ ఓ సి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

### ఆది శ్రీనివాస్

**మేడిపల్లి మండలం, డిసెంబర్ 6,(ప్రజాజ్యోతి ప్రతినిధి)..** మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన కాటిపల్లి చంద్రయ్య అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన



చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా స్థాయి పీఎం శ్రీ స్కూల్స్ స్పోర్ట్ మీట్ ముగింపు కార్యక్రమం



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 06,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియం లో శనివారం రోజు జిల్లా స్థాయి పీఎం శ్రీ స్కూల్స్ స్పోర్ట్ మీట్ ముగింపు కార్యక్రమంలో జిల్లా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ రాజుగౌడ్, జిల్లా విద్యా శాఖ అధికారీ కె.రాము పాల్గొన్నారు. మొత్తం జిల్లా లోని 16 పీఎం శ్రీ స్కూల్స్ కి నిర్వహించిన కబడ్డీ,కోకో,వాలి బాల్,ఫుట్బాల్ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రైజెస్ ప్రధానం చేశారు.ఈ సందరరేగా జిల్లా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ రాజుగౌడ్ మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వార విద్యార్థుల యొక్క శారీరక,మానసికఆరోగ్యం గానీకి ఎంత గానో దోహదం చేస్తాయని తెలిపారు.జగిత్యాల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నీ పోటీల్లో మంచి ప్రతిభ కనపరచి జిల్లా పేరును నిలబెడుతున్నారని ప్రశంసించారు.వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఆటల్లో ప్రావీణ్యం కనపరిచేలా మంచి మంచి శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించి జిల్లాను ఆటల విభాగంలో అగ్రగామిగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టొరియల్ అధికారులు చిప్ప సత్య నారాయణ ,కొక్కుల రాజేష్, కోరుట్ల మహేష్,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్, పెటా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ , పిడుగు భాస్కర్,కృష? ప్రసాద్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పపెల్లి గ్రామాన్ని అభివృద్ధిలో పథంలో నడిపిస్తా

### - ఇప్పపెల్లి సర్పంచ్ అభ్యర్థి యాగండ్ల రమేష్ గౌడ్

**కథలాపూర్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):** ఇప్పపెల్లి గ్రామాన్ని అభివృద్ధిలో పథంలో నడిపిస్తానని, ఫుట్ బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి యాగండ్ల రమేష్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామంలో పలువురిని కలిసి ఓట్లను అభ్యర్థించారు.



గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు, గ్రామ రహదారులు, శుద్ధి చేసిన తాగునీ టి సరఫరా,పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళలశ్రేయస్సుకోసం ప్రత్యేకచర్యలు, శాంతి భద్రత కమిటీల ఏర్పాటు. గ్రామంలో అనేక సమస్యలు నిలిచిపోయాయని ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారు లతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు, మహిళా సంఘాల, గ్రామస్తుల సలహాలు స హకారంతో ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల సమస్యలపై గళమెత్తే నాయకుడిగా ముందుండి అందరి సహకారంతో గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగాతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి గెలిపించాలని రమేష్ గౌడ్ కోరారు.

# మండలంలో పుంజుకుంటున్న బిజెపి.. సర్పంచులుగా పోటీ

### బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్.



**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో రోజురోజుకు భారతీయ జనతా పార్టీ పుంజుకుంటున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ అన్నారు. ఆయన ప్రజా జ్యోతి విలేఖరితో శనివారం మాట్లాడుతూ. మండలంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో. వివిధ గ్రామాల్లో 13 మంది సర్పంచులుగా పలు గ్రామాల్లో వార్డు సభ్యులుగా బరిలో నిలిచినట్లు ఆయన వివరించారు.

# రోళ్ళవాగు ప్రాజెక్టు అనుమతులు వేగవంతం చేయండి

**నగర్ వన్ యోజన నిధులు విడుదల చేయండి**

**కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ను కోరిన ఎంపీ అర్వింద్**



**బీర్ పూర్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోనీ రోళ్ళవాగు ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, కేంద్ర పర్యావరణ మరియు అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ని కోరారు.ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసిన ఎంపీ అర్వింద్, ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. ఇటీవల జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రాజెక్ట్ అనుమతుల విషయంలో చొరవ తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ను కోరారు. ఈ నేపథ్యంలోనే ఎంపీ కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.అంతేకాకుండా, జగిత్యాల అర్బన్ మండలంలో అర్బన్ ఫారెస్ట్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'నగర్ వన్ యోజన' పథకం కింద మంజూరు చేసిన నిధుల గురించి కూడా చర్చించారు. మొత్తం రెండు కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇప్పటికే రూ. 1.4 కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ. 60 లక్షల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని మంత్రిని కోరారు.సమస్యలను సావధానంగా విన్న కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్, ఈ అంశాలపై త్వరలోనే స్పందించి, సమస్యలను పరిష్కరించి, పెండింగ్ నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించడంపై ఎంపీ అర్వింద్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన చర్లపల్లి గ్రామ సర్పంచ్ ను సన్మానించిన

**జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల రూరల్, డిసెంబర్ 06,ప్రజాజ్యోతి:** జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ గా మేడిపల్లి సునీత ఆనంద్ రెడ్డి ఉప సర్పంచ్ సుమన్,వార్డ్ సభ్యులు విజయ స్వరూప విజయ్ రాజేందర్ రాజి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఉపసర్పంచ్ గ్రామస్తులు కలిసి జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాదపూర్వకంగా కలవగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువ తో చర్లపల్లి గ్రామంలో సర్పంచ్ గా మేడిపల్లి సునీత సురేష్. సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవమై ఎన్నుకుని చర్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా నిలిపరు అని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో జెడ్పీ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు చర్లపల్లి గ్రామ అభివృద్ధికి అండగా ఉన్నామని, మున్ముందు చర్లపల్లి గ్రామ అభివృద్ధిలో తమ వంతు



సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు సీనియర్ నాయకులు కమలాకర్ రావు మాజీ సర్పంచ్ ఎల్లా రాజన్న చర్ల పల్లి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**సర్పంచ్ అభ్యర్థి కవితా కిషన్ రెడ్డి బ్యాటు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థన**

**ముత్తారం నవంబర్,06(ప్రజాజ్యోతి):** మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ ఎన్నికల పోటీలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి కి బ్యాట్ గుర్తును కేటాయించగా విస్తృతంగా బ్యాట్ గుర్తును చూపిస్తూ ప్రచారం నిర్వహిస్తూ, బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో గ్రామ ప్రజలు మహిళలు పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు భారీగా నిరాజనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాను సర్పంచ్ సారథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తామని గ్రామానికి మహర్దశ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు గతంలో మాపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించాము



ఇకముందు కూడా అదేవిధంగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తామని ప్రజలకు తెలుపుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. గ్రామ ప్రజలు భారీ మెజారిటితో ఆశీర్వదించలని గ్రామాభివృద్ధికి, సుపరిపాలన కోసం 'బ్యాట్' గుర్తుపై ఓటు వేసి, తనకు మద్దతు ఇవ్వాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీగా మహిళలు పాల్గొన్నారు.

# హరిజన సంఘాల ఆధ్వర్యంలోఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**వేములవాడ డిసెంబర్ 6 ప్రజాజ్యోతి :** చందుర్తి మండలం కేంద్రం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి ని హరిజన సంఘాలు మరియు గ్రామం లో ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు భారత రాజ్యాంగ నిర్మాత విశ్వ విజ్ఞాని అంబేద్కర్ స్ఫూర్తితో జీవించాలి అని అన్నారు నాయకులు మాట్లాడుచు బడుగు బలహీన వర్గాలు కు హరిజనులకు గిరిజన ప్రజలుకు వెనకబడి ఉన్నరుఅని గ్రహించి ఆరోజు మనకు రిజర్వేషన్ కల్పించి మనకు మార్గం నిర్దేశం చేశారు మనం అయన ఆశయ



సాధన కొరకు ప్రతి ఒకరు కృషి చేయాలి అనికోరారు ఇట్టి కార్యక్రమం లో సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య నాయకులు బత్తిని కమలాకర్ సిరికొండ శ్రీనివాస్ నేరల్ల దేవయ్య పులి సత్యం గొట్టె ప్రభాకర్ ఉలిసే శంకర్ అక్కనపల్లి రాజేందర్ అన్ని కుల సంఘాల నాయకులుపాల్గొన్నారు.

# విజయం దిశగా దూసుకెళ్తున్న చిందం మహేష్



**రామగిరి, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పన్నూరు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చిందం మహేశ్ విజయం దిశగా ప్రచారంలో వేగం పెంచారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరించడంతో పాటు, అభివృద్ధి పట్ల తన ప్రణాళికలను వివరించారు. ముఖ్యంగా సింగరేణి పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన సెంటినరీ కాలనీలో సింగరేణి కార్మికులు, అధికారులు మాత్రమే కాకుండా అసంఘటిత కార్మికుల నుండి కూడా ఆయనకు పూర్తి మద్దతు లభిస్తున్నట్లు తెలుస్తోంది. పల్లె ప్రజలకు అవసరాలేంటో, సమస్యలేమిటో తెలిసిన నాయకుడిగా చిందం మహేశ్‌ను స్థానికుల మన్ననలు పొందుతున్నారు. పన్నూరు గ్రామ అభివృద్ధితో పాటు, శుద్ధి జలాలు, డ్రైనేజీ, సెంటినరీ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి ఇవన్నీ ముఖ్య లక్ష్యాలుగా తీసుకొని చిందం మహేష్ ప్రచార బృందాలతో కలిసి ముందుకెళ్తున్నారు. అసంఘటిత కార్మిక కుటుంబాల సమస్యలు స్వయంగా తెలుసుకున్న మహేశ్, వారి జీవన ప్రమాణాల పెంపుకే ప్రధాన ప్రాధాన్యం కల్పిస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలకు ఏది కావాలన్నా అందుబాటులో ఉండే నాయకుడిగా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్న చిందం మహేశ్ విజయం దిశగా దూసుకెళ్తున్నారని కాంగ్రెస్ స్థానిక నాయకులు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. పన్నూరులో ఈసారి మార్పు ఖాయం అంటూ యువత, మహిళలు కూడా ఆయనకు తోడవుతున్నారు. ఎన్నికల వేళ మహేశ్ లభిస్తున్న ప్రజామద్దతుతో మరింత బలపడుతున్న ప్రచారం, గ్రామ మొత్తాన్ని తన వైపుకు తిప్పిస్తోందని పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నపూర ఉపేందర్ ఇంటింటి ప్రచారం

**గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా**



**ముత్తారం డిసెంబర్, 06 (ప్రజా జ్యోతి):** స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో అడవి శ్రీరాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బొంతల అన్నపూర? ఉపేందర్ సర్పంచ్ అభ్యర్థి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కత్తెర గుర్తు కు ఓటు వేయాలని ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తామని కోరుతూ దూసుకెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలుపుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు సన్న బియ్యం గాని రేషన్ కార్డు ఇవ్వడం గాని ఇందిరమ్మ ఇల్లులు మరియు రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా పెద్ద ఎత్తున ఇంటింటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఏఐ శ్రీరాంపూర్ మార్చడం జరిగిందని ఓటర్లను ఓటు అభ్యర్థిస్తున్నారు మరియు రైతాంగానికి సంబంధించిన కొత్త మాటు గురించి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు తెలుపగా కొత్తమటుకు నీళ్లు తీసుకొస్తామని చెప్పడం జరిగిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు ఆశీస్సులతోనే ప్రజలలో అపార ఆశీస్సులు పొందుతూ ప్రజలు పొందుతూ గెలుపు బాటలో దూసుకెళ్తున్న బొంతల అన్నపూర?ను పెద్ద ఎత్తున ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తామని ఆశీర్వదిస్తున్నారు.

# గుండన్న పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతా

## సర్పంచ్ అభ్యర్థి కొప్పుల లావణ్య నగేస్

**వేములవాడ డిసెంబర్, 6:ప్రజాజ్యోతిజిః**

బోయినపల్లి మండల పరిధిలోని గుండన్నపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. కొప్పుల లావణ్య నగేష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తూ, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కొప్పుల లావణ్య నగేష్ లకు గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పెద్ద ఎత్తున మహిళలు, యువకులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు.తన ప్రచారంలో లావణ్య నగేష లు గ్రామాభివ ృద్ధిపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచారు. "నేను కేవలం ఎన్నికల్లో గెలవడం కోసమే పోటీ చేయడం లేదు. గుండన్న పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసేందుకు, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను," అని ఆయన ప్రకటించారు. గ్రామస్తుల కష్టాలు తనకు తెలుసని, వారి ఆశయాలు నెరవేర్చేందుకు తన శక్తి మేరకు పాటుపడతానని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామాభివ ృద్ధిలో ముఖ్యంగా విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన తన ప్రాధాన్యతలుగా ఉంటాయని నరసయ్య వెల్లడించారు. నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపరచడం, ఆధునిక బోధనా పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడం, గ్రామంలో ప్రాథమిక వైద్య సేవలు మెరుగ్గా అందేలా క ృషి చేయడం, అత్యవసర సమయాల్లో వైద్య సహాయం తక్షణమే లభించేలా చర్యలు తీసుకోవడం, అలాగే రోడ్ల నిర్మాణం,




తాగునీటి సమస్య పరిష్కారం, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక ద ృష్టి సారించి, శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.కొప్పుల లావణ్య నగేష్ లు మాట్లాడుతూ, "గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించే అవకాశం నాకు ఇవ్వండి. మీ ఇంటి బిడ్డగా, మీ తోటి పౌరుడిగా నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను. నాకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి, నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులందరినీ మనసూర్తిగా కోరుతున్నాను. మీ ఆశీర్వాదమే నా బలం," అని ఆయన విజ్ఞప్తి చేశారు. లావణ్య నగేష. ప్రచారానికి లభిస్తున్న మద్దతు చూస్తుంటే, గుండన్నపల్లి సర్పంచ్ పీఠంపై కత్తెర గుర్తు ప్రభావం గట్టిగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీర్ పూర్ మండల గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ

## సర్పంచ్ పదవికి పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా విడుదల

**బీర్ పూర్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

బీర్‌పూర్ మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ అనంతర తుది వివరాలను మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి భీమేష్, బీర్ పూర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ సమాచారం ప్రకారం, బీర్‌పూర్ మండలంలో **సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:సర్పంచ్ ఎన్నికల వివరాలు:**మొత్తం 16 గ్రామ పంచాయతీలలో 46 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవికి పోటీలో ఉన్నారు.**గ్రామాల వారీగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య :**బీర్‌పూర్ : 6-నర్సింహులపల్లి : 2-ఇంద్రానగర్ : 2-తల్లాడర్మారం : 2-చిత్రవేణిగూడెం : 2-కమ్మనూరు : 2-రేకులపల్లి : 3-కొల్వాయి : 6-చిన్న కొల్వాయి : 2-కోమన్‌పల్లి : 2-కందెనకుంట : 2తుంగూరు : 4-మంగెల : 2-చెర్లపల్లి : 3-రంగసాగర్ : 2-కండ్లపల్లి : 4-**వార్డు సభ్యుల ఎన్నికల వివరాలు:**మొత్తం దాఖలైన 275 నామినేషన్లలో, 21 వార్డులకు ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.మిగిలిన 115 వార్డులకు గాను 247 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నేడు గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు (సర్పంచ్ మరియు వార్డు సభ్యులు) అవగాహన సమావేశం




నిర్వహణ.గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి), మరియు లా అండ్ ఆర్డర్ (శాంతిభద్రతలు) పై అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయబడింది.సమావేశము ఆదివారం ఉదయం 11:30 గంటలకు బీర్ పూర్ రైతువేదిక నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీర్ పూర్ మండలంలో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యుల అభ్యర్థులందరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరడమైనది. ఎంపీడీఓ (మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి) బీర్ పూర్.

# హెూంగార్డ్ బానోతు సీతారాంకు ప్రశంసా పత్రం


**చిట్యాల ( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 6 :**

63వ హెూంగార్డ్స్ ఆవిరావే దినోత్సవం సందఠరేగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను చిట్యాల పోలీస్ స్టేషన్‌కు చెందిన హెూంగార్డ్ బానోతు సీతారాం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.?చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో తనకు కేటాయించిన కోర్టు ప్రాసెస్ డ్యూటీ లో సీతారాం అత్యుత్తమ సేవలు అందించారు.తన పనితీరును గుర్తించిన జిల్లా పోలీసు యంత్రాంగం, హెూంగార్డ్స్ ఆవిరావే దినోత్సవ వేడుకల్లో భాగంగాఎస్పీసంకీర్త్ద్వారాఈరివార్డునుఅందజేసి.అభినందించార ు.?ఈ కార్యక్రమంలో?భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్?డిఎస్పీ సంపత్ రావు?హెూంగార్డ్ ఆర్.ఐ పూర??వెలేరే ఆర్.ఐ కాసిరం నాయక్?ప్రశంసా పత్రం అందుకున్న సీతారాంను చిట్యాల సి ఐ మల్లేష్, ఎస్ ఐ శ్రావణ్



కుమార్ హెూంగార్డ్స్ పెండెల ప్రసాద్, ముత్యాల మొగిలి, రాజు తదితరులుశుభాకాంక్షలు తెలిపారు.

# పొనగంటి మల్లయ్య పాట సీడీ ఆవిష్కరణ



**జమ్మికుంట, డిసెంబర్06 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణంలో గ్రంథాలయం చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య పై నిమ్మల వెంకటేష్ రచించగా నితీష్ పటేల్ పాటని పాడి రికార్డు చేయగా శనివారం పొనగంటి మల్లయ్య చేతుల మీదగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇప్పపెల్లి గ్రామాన్ని అభివృద్ధిలో పథంలో నడిపిస్తా

## - ఇప్పపెల్లి సర్పంచ్ అభ్యర్థి యాగండ్ల రమేష్ గౌడ్



**కథలాపూర్, డిసెంబర్ 6 (ప్రజాజ్యోతి):**

ఇప్పపెల్లి గ్రామాన్ని అభివ ృద్ధిలో పథంలో నడిపిస్తానని, ఫుట్ బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి యాగండ్ల రమేష్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామంలో పలువురిని కలిసి ఓట్లను అభ్యర్థించారు. గ్రామ అభివ ృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు, గ్రామ రహదారులు, శుద్ధి చేసిన తాగునీ టి సరఫరా,పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చుడటం,యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివ ృద్ధి, మహిళలశ్రేయస్సుకోసం ప్రత్యేకచర్యలు, శాంతి భద్రత కమిటీల ఏర్పాటు. గ్రామంలో అనేక సమస్యలు నిలిచిపోయాయని ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారు లతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘల నాయకులు, మహిళా సంఘాల, గ్రామస్తుల సలహాలు స హకారంతో ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల సమస్యలపై గళమెత్తే నాయకుడిగా ముందుండి అందరి సహకారంతో గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగాతీగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, యువత సహకారాన్ని అందించి గెలిపించాలని రమేష్ గౌడ్ కోరారు.

# ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

**రాయపర్తి డిసెంబర్ 6 ప్రజాజ్యోతిః**తెలంగాణ రెండవ సాధారణ గ్రామపంచాయతీఎన్నికలు-2025 సంబంధించి రాయపర్తి మండలానికి కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శనివారం నిర్వహించనైనది . ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అధికారులు 365 మంది అధికారులు పాల్గొన్నారు. ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద సందర్శించి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ఎన్నికలు సజావుగా జరుగుటకు సూచనలు చేయడం జరిగింది. ఇందులో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జి.కిషన్ టి ఓ టి లు సుధీర్ బాబు, నాగేశ్వరరావు, పరమేశ్వర్, ఆచార్యులు మరియు పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

